Follow: @ANNTELUGU
14-06-2025
ANN తెలుగు
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 192 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## మహేశ్ కుమార్‌తో మంత్రి వివేక్ భేటీ

గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన వివేక్ వెంకటస్వామి

**మహా:** గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్మిక శాఖ, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్. మంత్రివర్గంలో వివేక్ వెంకటస్వామికి చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.

**టాప్ న్యూస్**

### ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్



- సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా
- ఆయనకు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు

02

### దద్దరిల్లిన ఇరాన్



- ఇజ్రాయెల్ భీకరదాడి

07

### శక్తిమాన్‌గా అల్లు అర్జున్?



- బాసిల్ జోసెఫ్ దర్శకత్వంలో భారీ చిత్రం

02



నూతన సీఎం సీపీఆర్వోగా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రం మల్సూర్



### త్వరలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

- వచ్చే నెలలో ఎలక్షన్లు నిర్వహించబోతున్నాం
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన

వివరాలు 2లో



### మంత్రి వివేక్‌ను కలిసిన కంది శ్రీనివాసరెడ్డి

మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు

వివరాలు 3లో

### ప్రభుత్వ ఉద్యోగులకు బంపరాఫర్!

- 3.64 శాతం డీఏ పెంచిన తెలంగాణ సర్కార్
- 2023 జనవరి 1వ తేదీ నుంచి పెంచిన డీఏ వర్తింపు

వివరాలు 3లో





### బ్లాక్ బాక్స్ లభ్యం!

ప్రమాదానికి గల కారణాలు బయటపడే చాన్స్

వివరాలు 2లో

# జూలైలో స్థానికం

## ముందుగా జడ్పీ, మండల పరిషత్‌లు




ఆ వెంటనే గ్రామపంచాయతీలకు పోల్ వార్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచన

సన్నద్ధం కావాలని మంత్రులకు సూచన

"జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా ఇటు మంత్రులను, అటు అధికారయంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారు. జూలై ఆగస్టు మాసాలు గ్రామాల్లో వ్యవసాయ సీజన్ అయినా గ్రామాలతో ముడిపడి ఉన్న ఎన్నికలకు ఇది అత్యంత అనుకూల సమయంగా సర్కారు భావిస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించే దిశగా గత కొద్దిమాసాలుగా సీఎం రేవంత్ రెడ్డి యంత్రాంగాన్ని, పథకాలను సన్నద్ధం చేస్తూ వస్తున్నారు.


*- మహా, హైదరాబాద్*

వివరాలు 2లో

## విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి.. విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- గురుకుల పాఠశాల సదుపాయాలు డే స్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

02



# కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు

## ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ దూకుడు

### ఈ నెల 16న విచారణకు రావాలని ఆదేశాలు

గత నెలలో నోటీసులు ఇవ్వగా అమెరికా పర్యటన ముగిశాక వస్తానన్న కేటీఆర్

షెల్ కంపెనీలు, డబ్బు మళ్లింపుపై ఈ సారి గట్టిగానే విచారించే చాన్స్

**మహా:** మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న (సోమవారం) ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటన లో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

**గతంలో ఒకసారి విచారణకు..**

ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి కేటీఆర్ ఏసీబీ, ఈడీ ముందు విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

మిగతా 2లో

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్

దమ్ముంటే లై డిటెక్టర్ టెస్టుకు రా..

న్యాయమూర్తి సమక్షంలో లైవ్‌లో పరీక్షకు సిద్ధమా?: కేటీఆర్

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి దమ్మున్న లీడర్

- రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుస్తాం
- ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయి
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హాట్ కామెంట్స్



**మహా:** దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.

మిగతా 2లో

## సామాజిక న్యాయానికే పెద్దపీట!

- సీఎం రేవంత్ ను కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు భేటీ
- మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపిన లీడర్లు

**మహా:** సీఎం రేవంత్ రెడ్డితో శుక్రవారం కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో భేటీ అయి మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.

మిగతా 2లో



## ఇది మాటలకు అందని విషాదం

### ఇంత మంది ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకం

- మీ జీవితంలో ఏర్పడిన లోటును అర్థం చేసుకోగలం: మోదీ
- విమాన ప్రమాద బాధితులను కలిసిన ప్రధాని
- గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కుటుంబానికి పరామర్శ



02

## ఆదిలాబాద్ బీజేపీలో డిష్యుం.. డిష్యుం

- పట్టణ అధ్యక్షుడిపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుమారుడి దాడి
- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన నాయకుడు



03

# జూలైలో స్థానికం

## ముందుగా జడ్పీ, మండల పరిషత్‌లు




### ఆ వెంటనే గ్రామపంచాయతీలకు పోల్ వార్
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచన
### సన్నద్ధం కావాలని మంత్రులకు సూచన

హైదరాబాద్, మహా : జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా ఇటు మంత్రులను, అటు అధికారయంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారు. జూలై ఆగస్టు మాసాలు గ్రామాల్లో వ్యవసాయ సీజన్ అయినా గ్రామాలతో ముడిపడి ఉన్న ఎన్నికలకు ఇది అత్యంత అనుకూల సమయంగా సర్కారు భావిస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించే దిశగా గత కొద్దిమాసాలుగా సీఎం రేవంత్ రెడ్డి యంత్రాంగాన్ని, పథకాలను సన్నద్ధం చేస్తూ వస్తున్నారు. సన్నబియ్యం పథకం సూపర్ హిట్ కాగా, ఇందిరమ్మ ఇళ్ళు, రాజీవ్ యువ వికాసం ప్రభుత్వానికి అనుకూల వాతావరణం తెస్తాయని భావిస్తున్నారు. రైతు భరోసా కూడా సమయానికి అందించి.. స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కైవసంచేసుకోవొచ్చని ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు.

## ఆ పదవులు కూడా పూర్తిచేసి..

ఇటీవల మంత్రివర్గ విస్తరణ పాక్షికంగా చేసిన కాంగ్రెస్ హైకమాండ్, పీసీసీ కార్యవర్గానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవుల్లో నియమించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ , జిల్లా పార్టీ అధ్యక్షులను కూడా ఈనెల 20లోగా నియమించే యోచనలో ఉంది. ఈ పదవుల భర్తీచేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళే యోచనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉంది. సగం జిల్లాల్లో డిసిసి అధ్యక్షులు ఖాళీగా ఉండగా, కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు ఈ పదవులు తమకొద్దని గెలిచిన నాటినుండీ అంటీముట్టనట్లుగా ఉన్నారు. ఈ క్రమంలో కొత్త డిసిసిలు , కమిటీలు పూర్తిచేస్తే పూర్తిస్థాయిలో స్థానిక ఎన్నికలకు వెళ్ళవచ్చని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. ఈ నెలాఖరుకల్లా ఈ ప్రక్రియ అంతా కొలిక్కి తెచ్చి జూలైలో షెడ్యూల్ విడుదల చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. జూలై ద్వితీయార్ధంలో ఎన్నికలు జరిగే అవకాశాలు తాజా పరిస్థితులను బట్టి ఉన్నాయి. శుక్రవారం జిల్లాల పర్యటనల్లో పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు స్థానిక ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని చెప్పారు. పథకాలు అమలుచేసి, పార్టీ కమిటీలు నియమించకుండా స్థానిక ఎన్నికలకు వెళ్తే సమస్యలొస్తాయని, పార్టీ సంస్థాగత ప్రక్రియ పూర్తిచేసి.. సంస్థాగత ఎన్నికలకు వెళ్ళాలని పలువురు నాయకులు హైకమాండ్ కు రిక్వెస్ట్ చేశారు. జిల్లాపరిషత్ లు పూర్తిగా, మండల పరిషత్ లు 90 శాతానికి పైగా కైవసం చేసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది.


# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

### పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు
## నైపుణ్యాలు నేర్పించాలి

### ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి
### విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి
### గురుకుల పాఠశాల సదుపాయాలు డే స్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
### విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

**మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి దేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు



(మొదటిపేజీ తరువాయి)

జనవరి 6న లాయర్లతో కలిసి ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్‌ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఏసీబీ విచారణ హాజరయ్యారు మాజీ మంత్రి. దీంతో దాదాపు 7 గంటల పాటు ఆయనను ఏసీబీ విచారించింది. జనవరి 9న మరోసారి విచారణకు పిలవగా.. కేటీఆర్ సమయం కోరారు. ఇక మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది.

**నిధుల దుర్వినియోగం..**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. అయితే ఇందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది ఏసీబీ. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఏసీబీ.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని కూడా ఏసీబీ చెప్పింది. అలాగే గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌కు కూడా ప్రశ్నించింది. అయితే వీరి ముగ్గురిని విచారించి మూడు నెలలు గడిచిపోయింది కూడా. ఇప్పుడు తాజాగా రెండో సారి కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ నిర్ణయించింది.

# సామాజిక న్యాయానికే పెద్దపీట!



(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో మాదిగ సామాజికి వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కు అవకాశం దక్కింది. ఆయనకు ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ లు, ట్రాన్స్ జెండర్స్ శాఖలను అప్పగించారు. అంతకు ముందు తమ సామాజికి వర్గానికి కేబినెట్ విస్తరణలో అవకాశం ఇవ్వాలని మాదిగ ఎమ్మెల్యేలు పలు సార్లు సీఎంను భేటీ అయ్యారు. అందుకు అనుగుణంగా మంత్రివర్గ విస్తరణలో వివేక్, వాకిటి శ్రీహరితో పాటు మాదిగ సమాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కు చోటు దక్కింది. ఈ నేపథ్యంలో అడ్లూరి లక్ష్మణ్ సహా పలువురు మాదిగ సామాజిక ఎమ్మెల్యేలు ఇవాళ సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్యతో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# రేవంత్ రెడ్డి దమ్మున్న లీడర్

(మొదటిపేజీ తరువాయి)

అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### నా రాజకీయ లక్ష్యం అదే..

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కామెంట్స్ చేశారు.

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్

### దమ్ముంటే లై డిటెక్టర్ టెస్టుకు రా.. న్యాయమూర్తి సమక్షంలో లైవ్‌లో పరీక్షకు సిద్ధమా? : కేటీఆర్

**మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. ఫార్ములా ఈ కేసులో తనకు ఏసీబీ నుంచి నోటీసులు అందాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దమ్ముంటే ఇద్దరం కలిసి లై డిటెక్టర్ పరీక్షకు హాజరవుదామని సవాల్ విసిరారు. ప్రభుత్వం నడపడం చేతకాక, ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ పార్టీ సర్కస్‌లు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఫార్ములా ఈ కేసులో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తనను ఆదేశించిందని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో రూ. 44 కోట్లు బ్యాంకు నుంచి బ్యాంకుకు బదిలీ అయ్యాయని, ఆ మొత్తం ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే భద్రంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను సోమవారం ఏసీబీ అధికారుల ముందు హాజరై, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు.

**పదేళ్ల క్రితం**

**నల్ల సంచి నిండా డబ్బులతో..**

ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పదేళ్ల క్రితం నల్ల సంచి నిండా డబ్బులతో దొరికిపోయిన వ్యక్తి ఎవరో ఎవరైనా గుర్తు చేయగలరా?" అంటూ పరోక్షంగా ఓటుకు నోటు కేసును ప్రస్తావించారు. "మిస్టర్ రేవంత్ రెడ్డి, మనమిద్దరం ఏసీబీ దర్యాప్తును ఎదుర్కొంటున్నాం కదా. అలాంటప్పుడు ఒక న్యాయమూర్తి సమక్షంలో ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష తీసుకుందాం. దానిని టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేద్దాం. తెలంగాణ ప్రజలే ఎవరు దోషో నిర్ణయిస్తారు. నాతో పాటు ఈ పరీక్షకు వచ్చే ధైర్యం మీకుందా?" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రం దివాలా తీసిందని ప్రతిరోజూ చెబుతున్న మీరు, పదేపదే విచారణలు, ప్రచారాలతో ప్రజాధనాన్ని ఎందుకు వృధా చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "ప్రభుత్వం నడపడం చేతకాకపోతే, ప్రజలను సర్కస్‌లు, ఇతర పరధ్యానాలతో బిజీగా ఉంచుతారు! కాంగ్రెస్, వారి ముఖ్యమంత్రి చేసే విన్యాసాలు మమ్మల్ని నిరోధించలేవు" అని కేటీఆర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ లాంటి అంతర్జాతీయ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నం చేస్తే, దానిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిధులన్నీ పక్కాగా ఖాతాలోనే ఉన్నప్పుడు, ఈ విచారణల పేరిట రాద్ధాంతం ఎందుకంటూ ప్రశ్నించారు.

# త్వరలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

- వచ్చే నెలలో ఎలక్షన్లు నిర్వహించబోతున్నాం
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన

**మహా:** స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని.. అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు.

**ఎన్నికల సంఘం సైతం ఏర్పాట్లు..**

ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటోంది. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కూడా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశిస్తోంది.

# ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్

### సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా
### ఆయనకు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు

మహా: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా ఆయన ఆసుపత్రికి వెళ్లారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో కేసీఆర్‌కు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల కోసం ఆయన మధ్యాహ్నం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు.




# బ్లాక్ బాక్స్ లభ్యం!

- ప్రమాదానికి గల కారణాలు బయటపడే చాన్స్

**మహా:** ప్రమాద స్థలం నుంచి విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇద్దరు పోలీసు అధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ప్రమాదానికి ముందు పైలట్లు "మేడే" కాల్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే విమానం కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు ప్రమాదానికి గల కారణాలు ఏమిటనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఘటనా స్థలంలో లభ్యమైన బ్లాక్ బాక్స్ ద్వారా ప్రమాదానికి ముందు విమానంలో ఏం జరిగిందనే విషయాలు, పైలట్ల చివరి మాటలు, సాంకేతిక లోపాలు వంటి కీలక సమాచారం తెలిసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణ తర్వాతే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# ఇది మాటలకు అందని విషాదం

- ఇంత మంది ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకం
- మీ జీవితంలో ఏర్పడిన లోటును అర్థం చేసుకోగలం: మోదీ
- విమాన ప్రమాద బాధితులను కలిసిన ప్రధాని
- గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కుటుంబానికి పరామర్శ

**మహా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అహ్మదాబాద్ పర్యటనకు వెళ్లారు. విమాన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విమాన ప్రమాదం కారణంగా గాయపడి ఆస్పత్రిపాలైన వారిని, విమాన ప్రమాదం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏకైక వ్యక్తి రమేశ్ బిశ్వాస్ కుమార్ పరామర్శించారు.

**విజయ్‌భాయ్ లేరనే నిజాన్ని ఆంగీకరించలేకపోతున్నా..**

విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతో శ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు.

**బాధితులకు అండగా ఉంటాం..**

విమానం గురువారం మధ్యాహ్నం బీజే మెడికల్‌కు




చెందిన యూజీ మెస్ బిల్డింగ్‌పైపడి కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని 242 మందికిగాను 241 మంది మరణించారు. రమేశ్ బిశ్వాస్ అనే ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతనిప్పుడు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదేవిధంగా ప్రమాద సమయంలో విమానం ఢీకొట్టిన బిల్డింగులో ఉన్న పలువురు కూడా మరణించారు. మరికొంత మంది గాయపడ్డారు. వాళ్లు కూడా అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం ఆస్పత్రికి వెళ్లిన ప్రధాని మోదీ వారిని పరామర్శించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు, బాధితుల కుటుంబాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యావత్ భారత దేశం బాధితులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటోందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు చేశారు.

# శక్తిమాన్‌గా అల్లు అర్జున్ ?

### బాసిల్ జోసెఫ్ దర్శకత్వంలో భారీ చిత్రం

మహా: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టుతో ముడిపడి వినిపిస్తోంది. ఒకప్పుడు భారతీయ బుల్లితెర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సూపర్ హీరో 'శక్తిమాన్' కథ ఇప్పుడు వెండితెరపైకి రాబోతోందని, ఇందులో శక్తిమాన్ పాత్రను అల్లు అర్జున్ పోషించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 'మిన్నల్ మురళి' వంటి సూపర్ హిట్ సినిమాతో ఆకట్టుకున్న మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ దర్శకత్వం వహించనున్నారని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ సోనీ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో సోనీ పిక్చర్స్‌తో పాటు గీతా ఆర్ట్స్ , మరో రెండు పెద్ద అంతర్జాతీయ స్టూడియోలు కూడా భాగస్వాములు కానున్నాయని, నాలుగు వేర్వేరు సినీ పరిశ్రమలకు చెందిన ప్రముఖులు ఈ ప్రాజెక్టుకు మద్దతు ఇస్తున్నారని బాలీవుడ్ బబుల్ తన నివేదికలో పేర్కొంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.





## మంత్రి వివేక్‌ను కలిసిన కంది శ్రీనివాసరెడ్డి

### మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రగతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నూతన మంత్రి హయాంలో ఆదిలాబాద్ జిల్లా ప్రగతిపథంలో నూతన శిఖరాలు అధిరోహిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదిలాబాద్ అంటే మొదటినుండీ ప్రత్యేక ప్రేమ ఉందని, వివేక్ నాయకత్వంలో ఆదిలాబాద్ మరింత పురోగమిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కాకా కుటుంబానికి రాజకీయంగా ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులు

## స్వార్థం కోసం బీఆర్ఎస్ ధరణి తెచ్చింది

ఇచ్చిన మాట ప్రకారం దాన్ని బంగాళాఖాతంలో కలిపాం

ధరణి స్థానంలో అద్భుతమైన భూ భారతి చట్టం తెచ్చాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మహా:** గత ప్రభుత్వంలో దొరవారు చేసిన అప్పులకు అసలు వడ్డీ కలిపి ప్రతి నెల రూ.6500 కోట్లు కడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా గత ప్రభుత్వం అమలు చేశామని చెప్పుకుంటున్న కార్యక్రమాలు వేటిని పక్కన పెట్టకుండా అదనంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో నలుగురు వ్యక్తులు తమ స్వార్థం కోసం ధరణిని తీసుకువచ్చారు. దీంతో ప్రజలను హింసపెట్టారు. కానీ మేమొచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేశామని దాని స్థానంలో అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. మీ గ్రామానికే రెవెన్యూ అధికారులు వచ్చి భూసమస్యలు పరిష్కరిస్తారని.. ఏ ఒక్కరూ కూడా ఆలి మెడలో తాళి అమ్ముకుని కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుడా భూభారతి చట్టాన్ని తెచ్చుకున్నామన్నారు.

### సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు..


రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకరమైన ప్రేమ, అభిమానం చూపించారో రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు అదే రకమైన ప్రమాభిమానాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం మాదిరిగా బొమ్మలు చూపించి వెళ్లిపోయే ప్రభుత్వం మాది కాదని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే మూడేళ్లలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, పేదల కోరికను నెరవేర్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఎవరికైనా ఇందిరమ్మ ఇళ్లు రాకపోతే కంగారుపడవద్దని సూచించారు.

# ఆదిలాబాద్ బీజేపీలో డిష్యుం..డిష్యుం

### పట్టణ అధ్యక్షుడిపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుమారుడి దాడి

### సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన నాయకుడు

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ యువ నాయకుల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఇటీవల బీజేపీ పార్టీ నాయకుల మధ్య నెలకొన్న రాజకీయ, ఇతరత్రా పరిణామాల నేపథ్యంలో శుక్రవారం బీజేపీ నేతల మధ్య ఘర్షణ నెలకొన్నట్లు సమాచారం. ఎమ్మెల్యే తనయుడు పాయల్ శరత్ (బన్నీ), గంద్రత్ మహేందర్ ఇద్దరు యువ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో మహేందర్ కు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. తర్వాత దీనిపై తనను 18 మాసాల అధికార అహంకారంతో తనపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ తనయుడు పాయల్ శరత్ దాడిచేశారంటూ మహేందర్ ఫేస్ బుక్ లో పోస్ట్ చేశారు. ఆదిలాబాద్ బీజేపీ టౌన్ అధ్యక్షుడిని రక్తం వచ్చేలాగా కొట్టిన బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తనయుడు పాయల్ శరత్ అంటూ ఆదిలాబాద్ బీజేపీ పార్టీలో నెలకొన్న వర్గవిభేదాలపై మీడియాలో కథనాలు రావడంతో రాష్ట్రనాయకత్వం అప్రమత్తమైంది. ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తపై పాయల్ శంకర్ తనయుడు పాయల్ శరత్ చేయిచేసుకున్నాడన్న ప్రచారంతో ఒక్కసారిగా అప్రమత్తమైన నాయకత్వం విషయం తెలుసుకునే యత్నం చేసింది. అధికార క్యాంప్ ఆఫీస్ లోనే టౌన్ అధ్యక్షుడు గంద్రత్ మహేందర్ పై దాడిజరగడంతో




బిజెపి హైకమాండ్ సీరియస్ కాగా, నష్టనివారణ చర్యల్లో నాయకత్వం నిమగ్నమైంది. తర్వాత తనపై దాడి జరగలేదంటూ మహేందర్ మరో పోస్ట్ పెట్టినట్లు తెలిసింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు బంపరాఫర్!

- 3.64 శాతం డీఏ పెంచిన తెలంగాణ సర్కార్
- 2023 జనవరి 1వ తేదీ నుంచి పెంచిన డీఏ వర్తింపు

**మహా:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ తీపికబురు చెప్పింది. ఉద్యోగుల డీఏ 3.64 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం జీవో విడుదల చేసింది. ఈ డీఏ పెంపు అనేది 2023 జనవరి 1వ తేదీ నుంచి పెంచిన డీఏ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇకపోతే తెలంగాణ కేబినెట్ ఇటీవలే రెండు డీఏలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఒక డీఏ ఇచ్చిన ప్రభుత్వం, మరో ఆరు నెలల తర్వాత మరో డీఏ అందించనుంది. ఇకపోతే ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా సగటున సుమారు రూ.200 కోట్లు.. ఏడాదికి దాదాపు రూ.2,400 కోట్ల అదనపు భారం ఖజానాపై పడనుంది అని ఆర్థికశాఖ వర్గాలు అంచనా. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 26.39 శాతం నుంచి 30.03 శాతానికి పెరిగింది అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

**మంత్రివర్గంలో నిర్ణయం..**

ఇటీవల మంత్రివర్గంలో జేఏసీ ప్రతిపాదనలు వంటి అన్ని అంశాలపై తీవ్ర చర్చ జరిగింది. ఉద్యోగుల మొత్తం 57 డిమాండ్ల సాధ్యసాధ్యాలపై చర్చ జరిగిన అనంతరం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మొత్తం ఐదు డీఏలు పెండింగ్ ఉండగా.. ఉద్యోగ సంఘాలు మూడు ఇవ్వాలని కోరుతున్నాయి. కాకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో రెండు కరువు భత్యాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతానికి ఒక కరువు భత్యం ఇవ్వనుండగా.. ఆరు నెలల తర్వాత మరో డీఏ ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.

# సంస్థాగత బలోపేతమే లక్ష్యం!

### గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై అధిష్టానం దృష్టి.. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### జూమ్ మీటింగ్ లో డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులకు మీనాక్షి నటరాజన్ సూచనలు

**మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టారు. శుక్రవారం గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్ డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.

**ఆ అభ్యర్థుల జాబితా ఇవ్వండి..**

అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వ నియమకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది. ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే.. పదవులు దక్కని వారు వేరేతర పార్టీలో వెళ్లిపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్ భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా... స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్ అని



డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నియమకాలు జోలికి వెళ్లవద్దని డిసైడ్‌అయిందని ఆ పార్టీ వర్గీల సమాచారం. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్ కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కో మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవుల పంపిణి సామాజిక న్యాయ పరంగా జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీ మార్గదర్శనంలో "సమాజంలో ఎవరి వాటా వారికే" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపునిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు.

### రెవెన్యూ సదస్సులో
## సమస్యలు పరిష్కరించాలి

### యాచారం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రాహ్మయ్య

**రంగారెడ్డి జిల్లా మహా:** యాచారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ అయ్యప్ప, ఆర్ ఐ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. యాచారం మండలం యాచారం గ్రామ రెవెన్యూ సదస్సులో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి వివిధ రకాల భూ సమస్యలపై, సిపిఎం పార్టీ యాచారం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రాహ్మయ్య, రైతులతో కలిసి మండల తహసిల్దార్ అయ్యప్పకు మెమోరాండం అందజేయడం జరిగింది. పెండ్యాల బ్రాహ్మయ్య మాట్లాడుతూ... యాచారం రెవెన్యూ పరిధిలో నెలకొన్న భూదాన్, గైరాన్, పోరంబోకు అసైన్మెంట్ భూముల భూ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కబ్జాలో వున్న అసైన్మెంట్ భూములను ప్రభుత్వం తీసుకొని, రైతులకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని . నిషేధిత జాబితాలో వున్న రైతుల భూములకు విముక్తి కల్పించాలని. విరాసత్, కోనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, యాచారం గ్రామ శాఖ కార్యదర్శి తెలుగమల్ల యాదగిరి, రైతులు దేవరకొండ జంగయ్య, బెల్లి అబ్బయ్య, మస్కు వెంకటయ్య, బెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కేటీఆర్ పరామర్శ

### బాత్‌రూంలో జారిపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే

### ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



**మహా:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డితో మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం ఎర్రవల్లి వ్యవసాయ క్షేతంలోని బాత్‌రూంలో జారిపడటంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయిన సంగతి తెలిసిందే. ఇక, శస్త్ర చికిత్స అనంతరం తొందరగానే కోలుకుంటున్నట్లుగా కేటీఆర్‌తో పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

# మా పురోగతిలో భాగస్వామ్యం అవ్వండి

### తెలంగాణ అన్ స్టాపబుల్... ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్

### రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి

### ప్రతి భాగస్వామ్యం లావాదేవీ కాదు... అది ఒక మార్పు

### గ్లోబల్ లీడర్స్ సమ్మిట్’లో మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం




**మహా :** దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో ‘ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)’ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ - 2025’ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ‘ మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగింది. రాష్ట్ర జీడీపీ ₹16.12 లక్షల కోట్లకు చేరింది. 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9%)ను దాటేసింది. తలసరి ఆదాయం ₹3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగాం. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించాం. 2 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు’ అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ‘ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ - రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం’ అని చెప్పారు. ‘మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే... తెలంగాణ దాన్ని సృష్టిస్తుంది. అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి’ అని పిలుపునిచ్చారు. ‘బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గేరియా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించండి’ అని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మర్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తమం సీఆర్పీఎఫ్

- సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు, సేవలను మరువలేం
- ఉగ్రవాద, మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం
- అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- జంషేడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్

**మహా:** జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. శుక్రవారం రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి బీ ఎస్ ఎఫ్ హెలికాప్టర్ లో జంషేడ్ పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్2 మరియు 24 టైప్3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్‌మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో, అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు.



ప్రపంచంలోనే అత్యుత్తమ పారామిలిటరీ బలగాల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) ఒకటి. జంషెడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ కేంద్ర నూతన భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. దేశ భద్రత కోసం సీఆర్పీఎఫ్ బలగాలు అందిస్తున్న సేవలు, త్యాగం అమూల్యమైనవి. దేశంలో అనేక విపత్కర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న సంస్థ సీఆర్పీఎఫ్. సీఆర్పీఎఫ్ బలగాల నిష్కల్మషమైన నిబద్ధత, నిస్వార్థ సేవ ప్రశంసనీయం. సీఆర్పీఎఫ్ బలగాల అచంచల ధైర్యం, సహనం (Resilience), వృత్తిపరమైన నైపుణ్యం (Professionalism) వంటి అంశాలే దేశవ్యాప్తంగా సీఆర్పీఎఫ్ కు ప్రశంసలు పొందేలా చేశాయి. సీఆర్పీఎఫ్ వీర జవాన్ల ధైర్య సాహసాలను, మాతృభూమి కోసం చేసే త్యాగాలను స్మరించకుండా ఉండలేం. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం మరియు వేర్పాటువాదంతో పోరాడటంలో, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదానికి ఎదురు నిలవడంలో, మధ్య భారతదేశంలోని వామపక్ష ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ చూపుతున్న తెగువ అద్భుతం. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో సీఆర్పీఎఫ్ సేవలను వినియోగించుకోవడం ఆ సంస్థపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి ఎదురు నిలిచి, శాంతి నెలకొల్పడంలో, ఉగ్రవాదుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ ముఖ్యపాత్ర పోషిస్తోంది. అమర్నాథ్ యాత్రను సురక్షితంగా నిర్వహించడంలో సీఆర్పీఎఫ్ కీలకపాత్ర పోషిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యంగా ఇటీవలి కాలంలో మణిపూర్‌లో పరిస్థితిని నియంత్రించి శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీఆర్పీఎఫ్ బలగాలు చేసిన క్రుషి మరువలేం.

జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ బలగాలు చేపడుతున్న ఆపరేషన్లతో, ప్రభుత్వ విధానాల అమలులో భాగంగా చేపడుతున్న చర్యలతో ప్రేరణ పొందిన వందలాది మంది మావోయిస్టులను తుపాకులను వీడి జనజీవన స్రవంతిలో చేరుతున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి మన ప్రభుత్వం భద్రతా బలగాలకు ఆధునిక ఆయుధాలతోపాటు అత్యాధునిక పరికరాలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉంది. దీంతోపాటు సీఆర్పీఎఫ్ సిబ్బందికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ జవాన్ల సంక్షేమం, జీవన స్థాయి మెరుగుపరచడం ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోంది. సి.ఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను ద్రుష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. ఈ గ్రుహ నిర్మాణాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగానే జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్2, 24 టైప్3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్‌మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడం తోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్నిగర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.

EDIT PAGE
ఎడిట్ పేజీ

# విమాన ప్రమాదాలకు ప్రధాన కారణాలు

**విమాన ప్రయాణాలు ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాలుగా మారాయి .సాంకేతికత పెరిగినా భద్రత కు భరోసా లేదు .ఇటీవలి కాలంలో భారతదేశంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రయాణికుల భద్రతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరి, ఈ ప్రమాదాల వెనుక ఉన్న వాస్తవ కారణాలు ఏమిటి? కేవలం యాంత్రిక లోపాలా? లేక పోటాపోటీగా ప్రయాణీకుల భద్రతను తాకట్టు పెట్టిన పరుగులెత్తించే దుష్పరిణామాలా?**





వ్యాసకర్త
- పి. విజయబాబు,
సీనియర్ సంపాదకులు

### 1. పోటీ కారణంగా ..

ప్రైవేట్ విమానయాన సంస్థలు పోటీలో దిగిపోయాయి.. ప్రయాణికులను ఆకర్షించేందుకు టికెట్ ధరలు తగ్గించడం, ఆర్థికంగా లాభాల కోసం మరమ్మతులు , పరికరాల నిర్వహణపై శ్రద్ధ లోపించడం ,నిర్వహణ ఖర్చును తగ్గించడం వంటి చర్యలు కొన్ని సంస్థల్లో కనిపిస్తున్నాయి. ఇవి భద్రతా ప్రమాణాలకు గండి కొడుతున్నాయని చెప్పవచ్చు .

### 2. ఉక్కిరి బిక్కిరి షెడ్యూల్స్ –

ఎయిర్‌క్రాఫ్ట్‌కు కూ విశ్రాంతి అవసరం. ఒకే విమానాన్ని తరచు, విరామం లేకుండా ఉపయోగించడమే మరొక ప్రమాదకారక అంశం. వాణిజ్యపరంగా ఒక్కో విమానం రోజులో నాలుగు లేదా అయిదు విమానయానాలు (flights) చేపడుతోంది.

**దీనివల్ల:**

- ఆ విమానాన్ని సమగ్రంగా తనిఖీ చేయడానికి అవసరమైన సమయం ఉండదు.
- ఏ చిన్న సాంకేతిక లోపమూ గుర్తించకుండా మిగిలిపోవచ్చు.
- పైలట్‌లు, సాంకేతిక సిబ్బంది అలసటకు లోనవుతారు.

### 3. లోపభూయిష్టమైన నిర్వహణ వ్యవస్థలు

అన్ని విమానయాన సంస్థలు సమానంగా నిర్వహణ ప్రమాణాలను పాటించడం లేదు. కొన్నిసార్లు భద్రతా తనిఖీలు కేవలం నామమాత్రంగా జరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఎయిర్‌ఫ్రేమ్, ఇంజిన్, ఎలక్ట్రానిక్ కంట్రోల్ వ్యవస్థలపై సరైన అంతర్గత పరిశీలనలు జరగకపోవడం ప్రమాదానికి నాంది పలుకుతుంది.

### 4. పైలట్ అనుభవం -శిక్షణ లోపాలు

కొన్నిసార్లు మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు జరుగుతుంటాయి. పైలట్లకు తగిన శిక్షణ లేకపోవడం, క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో పరిష్కారాత్మకంగా వ్యవహరించలేకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే, ఓవర్‌టైమ్ పని వల్ల అలసట,నిశిత దృష్టి లోపం వంటి మానసిక ఒత్తిళ్లూ పాత్ర వహించవచ్చు.

### 5. వాతావరణ పరిస్థితులను నిర్లక్ష్యం చేయడం

భారతదేశంలో కొన్ని విమానాశ్రయాల్లో (అయిర్‌పోర్టుల వద్ద) వర్షాకాలం లేదా మేఘావృత పరిస్థితుల్లో సకాలంలో స్పష్టమైన మార్గనిర్దేశం అందకపోవడం, నావిగేషన్ లోపాలు వంటి అంశాలు ప్రమాదానికి దారి తీస్తున్నాయి. కొన్ని సమయాల్లో పొగమంచు, గాలి దుమ్ము వంటి పరిస్థితులను సరిగ్గా అంచనా వేయక విమానాలు రన్‌వేను మించిపోయిన ఘటనలు కనిపించాయి.

విమానయాన రంగంలో వాణిజ్య పోటీ తప్పదు. కానీ ఆ పోటీలో ప్రయాణికుల ప్రాణభద్రతను తాకట్టు పెట్టటం ప్రమాదకరం. విమానాల నిర్వహణలో పారదర్శకత, నిరంతర భద్రతా తనిఖీలు, సిబ్బందికి తగిన విశ్రాంతి , శిక్షణ ఉండే విధంగా పాలసీలను మళ్లీ సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, భద్రతకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వడమే మార్గం.

## ముంబై సముద్ర తీరంలో...

| | | |
|---|---|---|
| తేదీ | : | 1 జనవరి 1978 |
| విమానముద్దు | : | ముంబయి నుండి దుబాయ్ |
| ప్రమాదం | : | టెక్నికల్ ఫెయిల్యూర్ కారణంగా విమానం సముద్రంలో కుప్పకూలింది. |
| మృతులు | : | 213 మంది – అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఇది భారత విమాన చరిత్రలో అత్యధిక మరణాల ఘటన మొన్నటి వరకూ రికార్డ్ |



## 2. కాండ్లా విమాన ప్రమాదం (1965)


| | | |
|---|---|---|
| స్థలం | : | కాండ్లా, గుజరాత్ |
| తేదీ | : | 19 అక్టోబర్ 1965 |
| ప్రమాదం | : | భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారిని తీసుకెళ్తున్న వాయుసేన విమానం గాలివానతో అదుపు తప్పి కూలింది. |
| మృతులు | : | 66 మంది |






### 3. ఎయిర్ ఇండియా ఫ్లైట్ 182 (1985) - కెనడాలోని టెరర్రిస్ట్ బాంబింగ్

స్థలం: అట్లాంటిక్ మహాసముద్రం, ఐర్లాండ్ సమీపం
తేదీ: 23 జూన్ 1985
విమానముద్దు: ముంబయి - డెల్హీ - లండన్ - కెనడా
బాంబ్ పేలుడు:
ఖలిస్తానీ ఉగ్రవాదులు బాంబు పెట్టారు.
మృతులు: 329 మంది – వీరిలో 268 మంది కెనడాఇండియా పౌరులు.
ఇది భారతదేశ చరిత్రలో ఉగ్రవాదం కారణంగా జరిగిన అత్యంత ఘోర విమాన ప్రమాదం.



### 4. చర్కి-దాద్రీ విమాన ప్రమాదం (1996)

స్థలం: హర్యానా, చర్కి దాద్రీ సమీపం
తేదీ: 12 నవంబర్ 1996
ఘటన: సౌదీ అరేబియన్ బోయింగ్ 747 మరియు కజకిస్తాన్ కార్గో విమానం మిడ్ ఎయిర్‌లో ఢీ.
మృతులు: 349 మంది
ఇది ప్రపంచంలోని అత్యంత ఘోర మిడ్‌ఎయిర్ కోలిజన్‌లలో ఒకటి




### 5. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 812 (2010)

స్థలం: మంగళూరు ఎయిర్‌పోర్ట్
తేదీ: 22 మే 2010
ఘటన:
ల్యాండింగ్ టైమ్‌లో రన్‌వే పైనుంచి జారిపోయి లోయలో పడిపోయింది.
మృతులు: 158 మంది
కారణం: పైలట్ పొరపాటు మరియు లోయ రన్‌వే



### 6. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (2020) - కోజికోడ్ ప్రమాదం


స్థలం: కోజికోడ్, కేరళ
తేదీ: 7 ఆగస్టు 2020
విమానముద్దు: దుబాయ్ నుండి భారత్‌కు వాందే భారత్ మిషన్‌లో తిరిగి వచ్చిన విమానం
ఘటన: భారీ వర్షంలో ల్యాండింగ్ సమయంలో రన్‌వే నుండి జారిపడి రెండు ముక్కలైంది.
మృతులు: 21 మంది
విమానంలో: 190 మంది ప్రయాణికులు



### 7. జెట్ ఎయిర్‌వేస్ ఫ్లైట్ 9W697 (2018)

స్థలం: ముంబయి నుండి జైపూర్
తేదీ: 20 సెప్టెంబర్ 2018
ఘటన: కేబిన్ ప్రెజర్ సిస్టమ్ ఫెయిలవడం వల్ల ప్రయాణికులకు నోసు, చెవుల్లో రక్తం. ఎటువంటి మరణాలు లేవు, కానీ 30 మందికి గాయాలు.





**అహ్మదాబాద్‌లోని ఎయిరిండియా విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 260 దాటింది. 25మంది గాయపడ్డారు. కాగా, శుక్రవారం ఉదయం అహ్మదాబాద్‌కు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఘటనాస్థలంతో పాటు క్షతగాత్రులు ఉన్న ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను కలవడంతో పాటు అహ్మదాబాద్ విమానశ్రయం సమీపంలో ఎయిరిండియా విమానం కూలిన ప్రాంతాన్నిసైతం మోదీ సందర్శించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.**

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన బోధన

## విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి



**ఆదిలాబాద్, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన భోదనను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా శాఖా ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి సూచించారు. పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో గల యూపిఎస్ మరాటీ మీడియం పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో మొదటి తరగతి విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు అందచేశారు. అంతకుముందు శ్రీ సరస్వతి దేవి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్జేడీ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోధన అందుతోందని తల్లితండ్రులు వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. బడిబాట లో భాగంగా ప్రవేశాల సంఖ్య పెంచుతూనే మూతపడిన పాఠశాలలను తెర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అయన వెంట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, కో ఆర్డినేటర్ సుజాత్ ఖాన్, స్కూల్ హెచ్ఎం గణేష్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్, మహా;** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ ఎన్ సి నుండి రాజేష్, టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాగా మార్చి పాసుపుస్తకాలు ఇవ్వాలి

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలి
- రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాం పర్వతాలు



**రంగారెడ్డి జిల్లా మహా:** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎస్సీ ఎస్టీలకు బలహీనవర్గాలకు అసైన్డ్ భూములు ఇవ్వడం జరిగిందని కల్వకుర్తి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపర్వతాలు అన్నారు. ప్రభుత్వాలు మారిన దళితుల తలరాత మారడం లేదు. అసైన్డ్ భూములను వెంటనే భూభారతి చట్టంలో దళితులకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ ప్రకారంగా పట్టాలు చేయాలని, భూభారతిలో అసైన్డ్ భూములను పునరుద్ధరణ చేసి క్రయవిక్రయాలు జరిగే విధంగా అమలు చేయాలని, భూభారతి చట్టంలో పొందుపరచడంతో ఎస్సీ ఎస్టీలు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటారని ఆయన కోరారు. కల్వకుర్తి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపర్వతాలు మాట్లాడుతూ... దివంగత మాజీ ప్రధాని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ భూమి పట్టాలను అందజేయడం జరిగింది. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఎస్సీ ఎస్టీలకు బడుగు బలహీన వర్గాలకు ఇందిరా గాంధీ ఇచ్చిన ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మారుస్తూ పట్టాదారులు క్రయవిక్రయాలు చేసుకునే విధంగా లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తామని పొందుపరచడం జరిగింది.

**ఇచ్చిన మాట ప్రకారం పట్టాగా మార్చి పాస్ పుస్తకాలు ఇవ్వాలి....**

నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి కొత్త చట్టంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ ప్రకారం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములు పట్టాలుగా మార్చి రైతులకు భూభారతి చట్టం ద్వారా కొత్త పాసుపుస్తకాలు అందించి రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.

# బల్దియా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి

## కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది

## హనుమకొండ, వరంగల్ కలెక్టర్లను కలిసిన కమిషనర్



**వరంగల్ మహా;** బల్దియా నూతన కమిషనర్ గా చాహత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడం తో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం అలాగే భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగం లో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీ పి ఎస్ అనుసంధానం , తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారం తో నగర అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియా లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, పి ఆర్ ఓ ఆయుబ్ అలీ ,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి,ఈ ఈ లు, డి ఈ లు,ఆర్ ఓ లు, ఆర్ ఐ లు, తదితరులు, ఉన్నారు. తదనంతరం.. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డా.సత్య శారద లను ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.


# అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## ప్రభుత్వ భూములను చెరువులను కాపాడాలి

భూ ఆక్రమణదారులపై చర్యలు కఠిన తీసుకోవాలి

అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ కు మెమరాండం

సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్




**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రభుత్వ భూములను కాపాడి, భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని, అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కయంజాల్, మన్నెగూడ రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలు, కాలువలను కాపాడాలని, ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇండ్ల స్థలాల కోసం అనేక దఫాలుగా అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన భూభారతి సదస్సులో అబ్దుల్లాపూర్మెట్ మండల ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ.... అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను, చెరువులు కుంటలు కాల్వలను కాపాడడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తుర్కయంజాల్ రెవిన్యూ సర్వేనెంబర్ 52, 212, 279, 323, 399, 631, 637 తదితర ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో, రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై తప్పుడు కాగితాలను సృష్టించి, ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి యదేచ్చగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు.

**అన్యాక్రాంతమవుతున్న చెరువులు**

మన్నెగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 7, 8 , 9 ,10 లలో 3.5 ఎకరాల గంగరాయన్ చెరువు శిఖం భూముల్లో, ఎన్ఓసి తెచ్చుకున్నామని చెబుతూ కొంతమంది రియల్ వ్యాపారస్తులు చెరువును వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని అన్నారు. దీనికిపైనే ఉన్న ఎర్రగుంట చెరువు కూడా రియల్ వ్యాపారుల కబంధహస్తాల్లో జిక్కి పూర్తిగా కనుమరుగవుతుందని అన్నారు. ఎంఎం కుంట పరిధిలో హార్డ్వేర్ పార్క్ కోసం తీసుకున్న ప్రభుత్వ సీలింగ్ గైరాన్, పోరంబోకు భూములను శాటిలైట్ ద్వారా సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా ఇక్కడే ఉంటూ అన్ని అర్హతలు కలిగి ఉండి ఇంటి స్థలాల కోసం అనేక దఫాలుగా ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ మీ సేవా కేంద్రాల్లో అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, జె ఆశీర్వాదం, నాయకులు పి శ్రీనివాసులు, ఐ కృష్ణ, బి శంకరయ్య, ఎన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# రౌడీ షిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ మచ్చ శివకుమార్

**హన్మకొండ మహా;**

హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ అందరినీ శుక్రవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇచ్చిన స్టేషన్ హౌసింగ్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన ఊరుకునేది లేదని, భూ..తగాదాల్లో మీరు తల దూర్చవద్దని, సమాజంలో సరైన నడవడిక తో మెదలాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా కౌన్సిలింగ్ కు రాని రౌడీషీటర్ల పేర్లను ఐడెంటి ఫై చేసుకొని మరో కసారి మీ అందరికీ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు.




# కాలేశ్వరం బస్టాండ్ లో మాత శిశు సంరక్షణ కేంద్రం

## కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్

**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆర్టిసి బస్టాండ్లో శ్రీ మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కాటారం కలెక్టర్ మాయాంక్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం తాత్కాలిక బస్టాండ్ లో షీరూమ్ (సానిటరీ హైజిన్ ఎంపవర్ మెంట్), మాతా శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే మహిళలు, బాలింతల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షీ, మాతా శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాళేశ్వరంలోని శాశ్వత బస్ స్టాండ్ కు మార్చినట్లు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బస్ స్టాండ్ లో షీ, మాతా శిశు కేంద్రం ఏర్పాటుపై ఒక ప్రకటన జారీ చేశారు. కాళేశ్వరం వచ్చే మహిళలకు బస్ స్టాండ్ లో షీ, మాతా శిశు కేంద్రం రూములు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# మేనత్తను హతమార్చిన మేనల్లుడు అరెస్టు

## వివరాలు వెల్లడించిన ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్



**వరంగల్ మహా;** మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసరమైన డబ్బు కొసం మేనత్తను అతి దారుణంగా హత్యచేసి ఒంటి మీద ఉన్న నగలను చోరీ చేసిన మేనల్లుడిని గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు 18లక్షల విలువగల సుమారు 170గ్రాముల బంగారు, 34గ్రాముల వెండి అభరణాలతో పాటు పదివేల రూపాయల నగదు, ద్విచక్రవాహనం, ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు రేకులపెల్లి ప్రణయ్ వయస్సు 23, రాజీవ్‌కాలనీ,మట్వాడా,వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబందించి ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, ఈ నెల 7వ తారీఖున గీసుగొండ మండలం, స్థంబాలపల్లి గ్రామానికి చెందిన కొచన స్వరూప వయస్సు 70 సంవత్సరాల వృద్దురాలిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లుగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని వృద్దురాలని దారుణంగా హత్య చేసింది మృతురాలి మేనల్లుడు వరంగల్ మట్టెవాడ ప్రాంతం, రాజీవ్ కాలనీలో నివాసం ఉండే రేకులపెల్లి ప్రణయ్ గా పోలీసుల దర్యాప్తులో నిర్థారణ కావడంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం ఉదయం అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా నిందితుడు హత్య చేసిన నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని పట్టుకొవడం ప్రతిభ కబరిచన గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేందర్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డిసిపి అభినందించారు.

# మహేశ్వరంలో కాషాయ జెండా ఖాయం

## భారతీయ జనతా పార్టీ కార్యశాల సమావేశం

కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు చేరవేయాలి

రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**



వచ్చే ఎన్నికలలో నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని బోసుపల్లి ప్రతాప్‌అన్నారు. మహేశ్వరం మండలం, నాగారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యశాల సమావేశం, మండల అధ్యక్షులు యాదిష్ ఆధ్వర్యంలో నిర్వహించిన, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ హాజరై మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని పేర్కొన్నారు. గతంలో 9 మంది సర్పంచులు, 5 ఎంపీటీసీలు, 14 గ్రామాలలో బిజెపి బహుట ఎగరేసింది అని గుర్తు చేశారు. ఈసారి మహేశ్వరం నియోజకవర్గం కాషాయమయం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణం కాపాడడానికి చెట్లు మొదటి ప్రాముఖ్యత అని చెట్లను నాటడం జరిగింది. 11 సంవత్సరాల మోడీ పాలనను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పర్యావరణ, శక్తి కేంద్రాలలో రచ్చ బండ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పై ప్రశ్నించాలని ఆదేశించారు. ఏమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిరసన కార్యక్రమాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పహాల్గామ దాడి ఘటన పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం ఆపరేషన్ సింధూర్ లాంటి కఠిన నిర్ణయాలపై, శత్రుదేశం పట్ల నిర్వహించిన తీరూపై ప్రజలు చర్చించుకున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ ఘటనలో మరణించినటువంటి కుటుంబాలకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బొక్క నర్సింహారెడ్డి, పాపయ్య గౌడ్, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, అనంతయ్య గౌడ్, యాదయ్య గౌడ్, కుండే వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ మహా;** పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న తరుణంలో నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పర్వతగిరి మండలం పరిధిలోని అనంతారం, గోపనపల్లి కొంకపాక ఏనుగల్లు సోమారం , గోరుగుట్ట తండా, మంగవాళ్య తండా, బూరుగుమళ్ళా, నారాయణపురం, రోల్లకల్, వడ్లకొండ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి శుభాకాంక్షలు తెలిపారు. గృహం అనేది కేవలం గదుల సముదాయం కాదని అది గౌరవంతో జీవించే హక్కు అన్నారు. ఒక్కో ఇంటికీ రూ.5 లక్షల వరకు మంజూరు చేస్తూ, నిర్మాణ నాణ్యతపై పూర్తి పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అంతేకాకుండా సోమవారం గ్రామంలో సుమారు 25 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.



# యువకుడిని కాపాడిన పోలీసులు

**ఆదిలాబాద్, మహా:**

కుటుంబ సమస్యలతో సతమతమవుతూ ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించిన ఓ యువకుడిని జిల్లా పోలీసులు రక్షించారు. విషయం తెలుసుకున్న వెంటనే విచారణ ప్రారంభించి... యువకుడిని పట్టుకోవడంతో ఆయన ప్రాణాలు కాపాడగలిగారు. వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని రవీంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ ఫైసల్ కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాడు. ఇక తాను సెలవు తీసుకుంటున్నానని తన తండ్రికి వీడియో సందేశం పంపి ఫోన్ ఆఫ్ చేశాడు. ఆందోళనకు గురైన తండ్రి స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా... స్పందించిన పోలీసులు సిబ్బంది సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా బాధితుడిని కనుగొన్నారు. భారి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వడ్డాడి ప్రాజెక్ట్ వద్ద ఆయనను గుర్తించి ప్రాణాలు కాపాడారు. బాధితుడిని కుటుంబ సభ్యులకు క్షేమంగా అందించినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే వన్ టౌన్ సిబ్బందితో పాటు తాంసీ డయల్ హండ్రెడ్, బ్లూ కోర్ట్ సిబ్బంది తక్షణమే స్పందించారని పేర్కొన్నారు. తమ కుమారుడిని కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# విద్యతోనే పేదరిక నిర్మూలన- సుమన్ నాయక్

**రంగారెడ్డి జిల్లా మహా:** విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందనీ సుమన్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని వాసుదేవపూర్ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను అందజేశారు. అంతకుముందు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్

**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పాలిటెక్నిక్ కళాశాల టీచర్ కు డాక్టర్ రేట్ పురస్కారం

**కాటారం, మహా :** భూపాలపల్లి జిల్లా కాటారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న మండల రవీందర్ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. రిప్రజెంటేషన్ ఆఫ్ చైల్డ్ అండ్ ఫ్యామిలీ ఇన్ ద సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ సుధా మూర్తి అన్న ప్రత్యేక అంశంలో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా సహచర అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ రాజ్ కుమార్ , మెకానిక్ ఇంజనీరింగ్ విభాగం లెక్చరర్ శివ నందిని, ఎలక్ట్రానిక్ & కమ్యునికేషన్ లెక్చరర్ రవి కిరణ్ కళాశాల కార్యలయ, వర్కషాప్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇన్ఫోసిస్‌లో రూ.కోట్లు సంపాదిస్తున్నారు.. ఇదిగో కొత్త డేటా

ఐటీ పరిశ్రమలో ఉద్యోగులకు రూ.లక్షల్లో వేతనాలు ఉంటాయన్నది తెలిసిందే. అయితే కొంత మంది ఉన్నతోద్యోగులు రూ.కోట్లలో సైతం పరిహారాలు అందుకుంటారు. దేశంలో రెండో అతిపెద్ద ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో రూ.కోట్లు సంపాదిస్తున్నవారి సంఖ్య ఈసారి పెరిగింది. అంతక్రితం ఏడాది క్షీణత తరువాత, వార్షికంగా రూ .1 కోటి కంటే ఎక్కువ సంపాదించే ఇన్ఫోసిస్ ఉద్యోగుల సంఖ్య 2025 ఆర్థిక సంవత్సరంలో 9 శాతం పెరిగి 112కు చేరుకుంది. స్టాక్ ఇన్సెంటివ్స్ పర్క్విసైట్ విలువలో మార్పులు, అధిక వేరియబుల్ పే ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. అదీకాకుండా 33 మంది అధిక సంపాదన కలిగిన ఉద్యోగులు ఇన్ఫోసిస్‌లో ఏడాది మధ్యలో చేరారు. కంపెనీ వార్షిక నివేదిక ప్రకారం.. వీరు ఒక్కొక్కరు సగటున నెలకు రూ .8.5 లక్షలకు పైగా జీతం పొందుతున్నారు. కంపెనీలో రూ .1 కోటి కంటే ఎక్కువ సంపాదించే వారి సంఖ్య 2024 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది పూర్తిగా రివర్స్ అయింది. అప్పుడు వీరి సంఖ్య అంతకు ముందు ఏడాది కంటే 17 శాతం తగ్గింది.

చారిత్రాత్మకంగా 2023 ఆర్థిక సంవత్సరం అత్యధికంగా 124 మంది ఉద్యోగులను నమోదు చేయగా, 2020 ఆర్థిక సంవత్సరం గత ఆరేళ్లలో అత్యల్పంగా 74 మందిని నమోదు చేసింది. ఈ జాబితాలో భారత్‌కు చెందిన ఉద్యోగులు మాత్రమే ఉన్నారని, టాప్ 10 ఎగ్జిక్యూటివ్ లను మినహాయించారని కంపెనీ స్పష్టం చేసింది. ఈ 112 మంది ఉద్యోగుల మొత్తం వేతనం 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.203 కోట్లుగా ఉంది. సీఎఫ్‌వో జయేశ్ సంఘ్ రాజ్కా రూ.8.8 కోట్ల పరిహారంతో అగ్రస్థానంలో నిలవగా, చీఫ్ డెలివరీ ఆఫీసర్లు దినేష్ ఆర్ రూ.7.2 కోట్లు, సతీష్ హెచ్‌సీ రూ.6.9 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచారు.


ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ అధిక సంపాదనలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది 2000 సంవత్సరానికి ముందు నుండి ఇన్ఫోసిస్‌లో ఉన్నారు. కొందరు 1990 నాటివారూ ఉన్నారు. ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఇన్ఫోసిస్ మొత్తం వ్యయం 2025 ఆర్థిక సంవత్సరంలో 4% పెరిగి రూ .85,950 కోట్లకు చేరుకుంది. ఇది దాని మొత్తం ఆదాయం రూ .1.63 లక్షల కోట్లలో 53 శాతం. 2025 మార్చి నాటికి కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 3.24 లక్షలుగా ఉంది.

## ఆఫ్-రోడ్‌లో దూసుకెళ్లే జిమ్నీ.. లక్ష మంది కొనేశారు..

ఆఫ్-రోడ్‌లో దూసుకెళ్లే మారుతి సుజుకి జిమ్నీ విక్రయాల్లోనూ దూసుకెళ్లింది. సరికొత్త మైలురాయిని దాటింది. మారుతి సుజుకి జిమ్నీ మొదటిసారిగా 2023 జూన్‌లో భారత మార్కెట్లో లాంచ్ అయింది. అప్పటి నుండి ఈ ఆఫ్-రోడ్ ఎస్‌యూవీ 5-డోర్ల వెర్షన్ లక్ష యూనిట్లకు పైగా అమ్మకాలను నమోదు చేసింది. ఆటోకార్ ప్రొఫెషనల్స్ నివేదిక ప్రకారం.. రెండు సంవత్సరాలలో ఈ వాహనం మొత్తం 1,02,024 యూనిట్ల అమ్మకాలను సాధించింది. మారుతి సుజుకి జిమ్నీ 5-డోర్ మొత్తం విక్రయాల్లో దేశీయ మార్కెట్లో విక్రయించిన 26,180 యూనిట్లు (2025 ఏప్రిల్ చివరి వరకు లాంచ్ అయినవి), 75,844 ఎగుమతి యూనిట్లు (2025 ఏప్రిల్ చివరి వరకు లాంచ్ అయినవి) ఉన్నాయి. అయితే మారుతి సుజుకి జిమ్నీ అమ్మకాల సంఖ్య పరంగా దాని ప్రధాన ప్రత్యర్థులలో ఒకటైన మహీంద్రా థార్ శ్రేణి కంటే చాలా వెనుకబడి ఉంది. 2020 అక్టోబర్‌లో లాంచ్ అయినప్పటి నుండి 2025 ఏప్రిల్ చివరి వరకు మూడు డోర్ల థార్, థార్ రాక్స్‌తో, ఎస్‌యూవీ శ్రేణి మొత్తం 2,59,921 యూనిట్లతో 2.5 లక్షల అమ్మకాల మైలురాయిని దాటింది. మారుతి సుజుకి జిమ్నీ మూడు డోర్ల వర్షన్ ప్రపంచ మార్కెట్లో మంచి ప్రజాదరణ పొందింది. ఈ పాపులారిటీని పునరావృతం చేయడానికి కంపెనీ ఐదు డోర్ల వెర్షన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఆఫ్-రోడర్ కొనుగోలుదారులను ఆకర్షించే లక్ష్యంతో ఈ వాహనం 4×4 సిస్టమ్‌తో బాడీ-ఆన్-ఫ్రేమ్ డిజైన్‌తో వచ్చింది. ఈ ఎస్‌యూవీ భారత మార్కెట్‌లో రూ .12.75 లక్షల ప్రారంభ ధరతో అమ్ముడవుతోంది. దీనిని గురుగ్రామ్ ప్లాంట్లో తయారు చేసి జపాన్ వంటి అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. మారుతి సుజుకి జిమ్నీలో సింగిల్ 1.5-లీటర్ నాలుగు సిలిండర్ల నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది 105 బీహెచ్‌పీ పవర్‌ని, 134 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ లేదా 4-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్‌తో జతచేయబడి ఉంటుంది. మాన్యువల్ వెర్షన్ లీటరుకు 16.94 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుండగా, ఆటోమేటిక్ వెర్షన్ లీటరుకు 16.39 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది.




## స్టాక్ మార్కెట్లు.. వరుస నష్టాలు



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఇజ్రాయెల్ఇరాన్ వివాదం పెరగడం, ముడిచమురు ధరలు విపరీతంగా పెరగడంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు పతనమయ్యాయి. ఇంట్రాడేలో 80,354.59 పాయింట్ల కనిష్టాన్ని తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ 573.6 పాయింట్లు (0.7 శాతం) క్షీణించి 81,118.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 కూడా 169.6 పాయింట్లు లేదా 0.68 శాతం క్షీణించి 24,718.6 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ లు వరుసగా 0.24 శాతం, 0.43 శాతం నష్టపోయాయి. అయితే రంగాలవారీ సూచీలు మిశ్రమంగా ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఎఫ్ఎంసీజీలు 1 శాతానికి పైగా నష్టపోయాయి. నిఫ్టీ మెటల్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, ఎనర్జీ, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ లోని 30 షేర్లలో 26 షేర్లు నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, ఐటీసీ, ఇండస్ఇండ్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1 శాతానికి పైగా నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, సన్ ఫార్మా, మారుతీ సుజుకీ మాత్రమే లాభపడ్డాయి. ఇజ్రాయెల్ఇరాన్ ఘర్షణ నేపథ్యంలో క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 8.57 శాతం పెరుగుదలతో 73.87 డాలర్లకు ఎగసింది. మరోవైపు మార్కెట్లలో అస్థిరతను అంచనా వేసే ఫియర్ ఇండెక్స్ 7.6 శాతం పెరిగి 15.08 పాయింట్ల వద్ద స్థిరపడింది.

## జియో 3 కొత్త రీఛార్జ్ ప్లాన్లు..

### తక్కువ ఖర్చుతో ఎక్కువ వ్యాలిడిటీ




రిలయన్స్ జియో భారతదేశపు అతిపెద్ద టెలికాం సంస్థ. దేశంలోని మొబైల్ యూజర్లలో ఎక్కువ మంది జియోను వినియోగిస్తున్నారు. మీరు కూడా జియో యూజర్ అయి ఉండి, లాంగ్ బవ్యాలిడిటీతో తక్కువ ఖర్చులో రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ సమాచారం మీ కోసమే. 84 రోజులు అంటే దాదాపు మూడు నెలలు వ్యాలిడిటీతో మంచి ప్రయోజనాలను అందించే మూడు రీఛార్జ్ ప్లాన్లను జియో ఇటీవల ప్రవేశపెట్టింది.

**జియో రూ.799 ప్లాన్**

జియో రూ .799 ప్లాన్ వ్యాలిడిటీ 84 రోజులు. ఇందులో అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీంతోపాటు రోజుకు 1.5 జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దీనితో పాటు, జియో హాట్‌స్టార్‌కు ఉచిత యాక్సెస్ కూడా ఈ ప్లాన్‌తో పొందవచ్చు.

**జియో రూ.859 ప్లాన్**

ఈ ప్లాన్ కూడా 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ వ్యాలిడిటీ ఉన్నన్నిరోజులూ అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం ఆస్వాదించవచ్చు. దీంతోపాటు రోజుకు 2 జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అంతే కాకుండా జియో హాట్‌స్టార్‌కు ఉచిత యాక్సెస్ కూడా ఈ ప్లాన్‌తో ఆనందించవచ్చు.

**జియో రూ.889 ప్లాన్**

జియో రూ .889 ప్లాన్ కూడా 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇందులో అపరిమిత ఉచిత కాలింగ్, రోజుకు 1.5 జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్ ప్రయోజనాలు లభిస్తాయి. దీంతో పాటు జియో హాట్‌స్టార్‌కు ఉచిత యాక్సెస్ కూడా ఈ ప్లాన్‌లో చేర్చారు. అలాగే జియో సావన్‌కు కూడా ఉచిత యాక్సెస్‌ను కూడా వినియోగదారులు పొందుతారు.







## ట్రంప్ కార్డ్ దరఖాస్తులు షురూ

**వాషింగ్టన్:** సంపన్న వలసదారుల కోసం తెచ్చిన శాశ్వత వీసా పథకం 'ట్రంప్ కార్డ్'దరఖాస్తులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం పలికారు. గోల్డ్‌కార్డ్‌గా పిలిచే ఈ దీని కొనుగోలు కోసం trumpcard.gov వెబ్‌సైట్ లో దరఖాస్తు నింపవచ్చని ట్రంప్ ప్రకటించారు. 50 లక్షల డాలర్లతో ఈ కార్డును కొనుగోలు చేయవచ్చని ట్రూత్ సోషల్‌లో అధ్యక్షుడు వెల్లడించారు. ''ప్రపంచంలోనే గొప్ప దేశమైన అమెరికాలో అడుగు పెట్టడానికి, ఇక్కడ జీవన ప్రయాణం మొదలుపెట్టడానికి ఏం చేయాలని చాలామంది అడుగుతున్నారు. వేలాది మంది కాల్ చేస్తున్నారు''అని పేర్కొన్నారు. అయితే గోల్డ్ కార్డ్ అమెరికా పౌరసత్వానికి హామీ ఇవ్వదని, నివాసానికి అవకాశం మాత్రమే కల్పిస్తుందని ఆయన సూచించారు. ''ఈ కార్డు పౌరసత్వం ఇవ్వదు. కనుక దీనికి కాంగ్రెస్ ఆమోదం అవసరం లేదు''అని ట్రంప్ తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు కావాలనుకునే భారతీయులకు, ఇతర విదేశీయులకు గోల్డ్ కార్డు దారి చూపుతుందని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఇటీవల ప్రకటించారు. విదేశీ పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా 1990లో అమెరికా ఈబీ-5 వీసాలను ప్రవేశపెట్టింది. కనీసం 10 మందికి ఉపాధి కల్పించే కంపెనీలో 10 లక్షల డాలర్లు పెట్టుబడి పెడితే ఈ శాశ్వత వీసాలు లభించేవి. వాటి స్థానంలో గోల్డ్ కార్డ్ తేనున్నట్టు ట్రంప్ ఫిబ్రవరిలో ప్రకటించారు. గతంలోలా ఈ వీసాలకు ఉద్యోగాల కల్పన తప్పనిసరి చేయలేదు. ఈబీ-5 వీ వీసాల్లో జరుగుతున్న మోసాన్ని అరికట్టడానికే కొత్త కార్డు తీసుకొస్తున్నట్లు తెలిపారు. 10 లక్షల గోల్డ్ కార్డులను జారీ చేయాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది.

## ఎవరీ లీనా నాయర్?

### ఏకంగా బ్రిటిష్ అత్యున్నత గౌరవం..

భారత సంతతి సీఈవో లీనా నాయర్‌కు బ్రిటన్ అత్యున్నత గౌరవం లభించింది. ఆమె ఛానెల్ సీఈవోగా రిటైల్ అండ్ వినియోగదారుల రంగంలో అత్యున్నతమైన నాయకురాలిగా పేరు తెచ్చుకుంది. ఆ రంగంలో ఆమె అందించిన సేవలకు, కృషికి గానూ..యూకే ప్రభుత్వం అత్యున్నత గౌరవంతో సత్కరించింది. ఈ మేరకు ఛానెల్ గ్లోబెల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లీనా నాయర్‌ను ప్రిన్స్ ఆఫ్ వేల్స్ ప్రిన్స్ విలియం కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ (CBE)తో సత్కరించారు. ఈ కొత్తఏడాది 2025 గౌరవ పురస్కారాల జాబితాలో ఆమె ఈ అత్యున్నత గౌరవాన్ని దక్కించుకుంది. అంతేగాదు ఛానెల్ బ్రాండ్ లీనా శక్తిమంతమైన నాయకురాలిగా ప్రపంచఖ్యాతీ సంపాదించుకుందని ప్రశంసించింది. దీర్ఘకాలిక సమగ్ర వ్యాపార ప్రభావాన్ని అందించింది. తన బ్రాండ్ హవాను కొనసాగించడం, క్లయింట్ అనుభవాన్ని మెరుగుపరచడం,నిలకడగా సాగేలా వేగవంతం చేయడం వంటి సేవలను అందించిదని ఛానెల్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. కాగా భారతీయ వ్యాపార కార్య నిర్వాహకురాలిగి లీనా నాయర్ జనవరి 2022లో ఛానెల్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఛానెల్‌లో ఆమెనే తొలి భాతర సంతతి మహిళా సీఈవో. తన నాయకత్వంలో ఛానెల్ బ్రాండ్‌కి మంచి గుర్తింపు లభించేలా కృషి చేసింది. వినియోగదారులను ఆకర్షించేలా గణనీయమైన పురోగతిని అందుకునేలా చేసింది. ముఖ్యంగా కంపెనీ ఫౌండేషన్‌కు గణనీయమైన ఆర్థిక సహాయం లభించేలా చేసింది.





తద్వారా ప్రపంచవ్యాప్తంగా సుమారు 9 మిలియన్లకు పైగా మహిళలు, బాలికలకు ప్రయోజనం చేకూరుతుండటం విశేషం. ఇక ఆమె ఛానెల్‌లో చేరడాని కంటే ముందు..యూనిలీవర్‌లో కంపెనీ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్‌గా, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా సేవలందించారు. చివరగా లీనా స్వస్థలం భారత్‌లోని మహారాష్ట్రలోని కోల్హాపూర్. ఆమె బాల్యమంతా గడిచింది. ఉన్నత విద్య కోస యూకే వచ్చి అక్కడే సెటిల్ అయ్యారామె.



## ఇజ్రాయెల్-ఇరాన్ రెండూ భారత్‌కు మిత్రదేశాలే, కానీ..

ఇరాన్ నుంచి అణు ముప్పు పొంచి ఉందని చెబుతూ ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'(Operation Rising Lion) పేరిట సైనిక చర్యకు దిగింది. ప్రతిగా.. ఇరాన్ డ్రోన్లతో ఇజ్రాయెల్ మీద దాడికి దిగింది. అయితే తాజా పశ్చిమాసియా ఉద్రిక్తతలపై భారత దేశం స్పందించింది. తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూనే.. ఇరు పక్షాలను ఉద్దేశించి విజ్ఞప్తి చేసింది. ''ఇజ్రాయెల్ఇరాన్ దేశాల మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్తతలను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది. ఈ దాడులు ఎంతో ఆందోళనకరం. భారత్ ఇరు దేశాలతో మంచి సంబంధాలు కలిగి ఉంది. రెండు మాకు మంచి మిత్రదేశాలే. సాధ్యమైన మద్దతు అందించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అందుకే దౌత్య మార్గాల ద్వారా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం. అంతేగానీ, ఉద్రిక్తతలను పెంచే చర్యలను ఏమాత్రం ప్రోత్సహించకూడదు'' అని ఒక ప్రకటనలో పేర్కొంది. అంతకు ముందు.. ఇరాన్‌పై ఆపరేషన్ రైజింగ్ లయన్ ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ప్రకటించిన సంగతి తెలిసిందే. సుమారు 200 యుద్ధ విమానాలతో టెహ్రాన్ దాకా ఇజ్రాయెల్ బలగాలు దూసుకెళ్లాయి. ఇరాన్ అణు.. క్షిపణి స్థావరాలను నాశనం చేయడంతో పాటు ఆ దేశ మిలిటరీ చీఫ్, కొందరు అగ్ర సైంటిస్టులను హతమార్చాయి. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది.

తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్‌లోని భారతీయుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని అడ్వైజరీలో పేర్కొంది.

## ప్రశ్నించినందుకు! ఈడ్చుకెళ్లి, బేడీలేసి..

అమెరికా రాజకీయాల్లో ఓ ఘటన కలకలం రేపింది. కాలిఫోర్నియా సెనేటర్, డెమొక్రటిక్ సభ్యుడు అలెక్స్ పాడిల్లా(Alex Padilla)తో భద్రతా సిబ్బంది ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. బలవంతంగా లాక్కెళ్లి మరీ ఆయన్ని నేల మీద పడుకోబెట్టి.. చేతులు వెనక్కి విరిచి బేడీలు వేశారు అధికారులు. అమెరికా కాలమానం ప్రకారం.. గురువారం లాస్ ఏంజెల్స్‌లో హోంల్యాండ్ సెక్యూరిటీ(DHS) సెక్రటరీ క్రిస్టి నోయెమ్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. గత వారం రోజులుగా అక్కడ వలసదారుల నిరసనలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ ఎంత మంది వివరాలు సేకరించారో గణాంకాలను నోయెమ్ మీడియా ద్వారా తెలియజేస్తున్నారు. ఇంతలో ఓ వ్యక్తి ''నా పేరు అలెక్స్ పాడిలా. సెనేటర్‌ని. సెక్రటరీకి నాదో ప్రశ్న అంటూ మాట్లాడబోయారు. ఇంతలో.. అక్కడున్న సిబ్బంది ఆయన్ని బయటకు లాక్కెళ్లారు. ఈ క్రమంలో ఆయనకు, వాళ్ల మధ్య పెనుగులాట జరిగింది. అనంతరం.. ఎఫ్‌బీఐ సిబ్బంది ఆయన్ని బలవంతంగా నేల మీద పడుకోబెట్టి.. చేతులు వెనక్కి విరిచి.. బేడీలు వేసి అదుపులోకి తీసున్నారు. అయితే కాసేపటికే ఆయన్ని అధికారులు విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో బయటకు రావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. డీహెచ్ఎస్ ఈ చర్యలను సమర్థించుకుంది. పాడిల్లాను దాడి చేయడానికి వచ్చిన వ్యక్తిగా భావించి అధికారులు అలా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. ఆయన చర్యను పొలిటికల్ డ్రామాగా అభివర్ణించింది. అయితే కాసేపటికే ఆయన్ని విడుదల చేశామని, నోయెమ్‌పాడిల్లా 15 నిమిషాలపాటు భేటీ అయ్యారని ప్రకటించింది. మరోవైపు ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్ డాన్ బోంగినో కూడా తమ సిబ్బంది చర్యను వెనకేసుకొచ్చారు. ఈ ఘటనపై అలెక్స్ పాడిల్లా స్పందించారు. ఒక సెనేటర్ విషయంలోనే ఇలా జరిగితే.. సాధారణ వర్గాల ప్రజలతో ఇంకెలా వ్యవహరిస్తారో? అని నిలదీశారాయన. వలసవాదులతో ఎలా వ్యవహరిస్తున్నారో.. ఈ దేశ పౌరులతోనూ అలాగే దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారాయన. మరోవైపు డెమొక్రటిక్ పార్టీ నేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ట్రంప్ పాలనలో ఇలాంటి దుర్మార్గాలు కూడా మొదలయ్యాయ వ్యాఖ్యానిస్తున్నారు. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, కమలా హారిస్, సెనేట్ లో మైనారిటీ నేత చుక్ షూమర్ తదితరులు ఈ ఘటనను ఖండించారు. ఇంకోవైపు రిపబ్లికన్ పార్టీలోనూ ఈ ఘటనపై పలువురి నుంచి ప్రతికూల వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించాల్సి ఉంది.



# ఖైదీ భార్య పాత్రలో..?



దిల్లీ తిరిగి సెట్స్‌కి వస్తున్నాడు. లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న సినిమా 'ఖైదీ 2'. కార్తీ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన 'ఖైదీ'. 2019లో విడులై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో వెంటనే 'ఖైదీ' సినిమాకు సీక్వెల్‌గా 'ఖైదీ 2' ప్రకటించారు లోకేశ్–కార్తీ. కానీ దర్శకుడు లోకేశ్ వరుసగా కమల్‌హాసన్‌తో 'విక్రమ్', రజనీకాంత్‌తో 'కూలీ' సినిమాలు చేయాల్సి రావడంతో, 'ఖైదీ 2' సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. ఇక 'విక్రమ్' (2022) సినిమా విడుదలై, సూపర్‌హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. 'కూలీ' సినిమా ఈ ఏడాది ఆగస్టు 14న విడుదల కానుంది. దీంతో ప్రస్తుతం 'ఖైదీ 2' సినిమాపై ఫోకస్ పెట్టారు కార్తీ–లోకేశ్. అయితే ఈ సినిమా గురించిన ఓ ఆసక్తికరమైన వార్త ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఈ 'ఖైదీ 2'లో అనుష్కా శెట్టి ఓ లీడ్ క్యారెక్టర్ చేయనున్నట్లుగా కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. 'ఖైదీ'లో కార్తీ కుమార్తె పాత్రను పరిచయం చేశారు. కానీ భార్య పాత్ర గురించి సరైన ప్రస్తావన లేదు. దీంతో 'ఖైదీ 2' సినిమాలో ఆ పాత్ర ప్రస్తావన ఎక్కువగా స్క్రీన్‌పై ఉంటుందని, ఈ పాత్రలోనే అనుష్కా శెట్టి నటించనున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. అలాగే 'ఖైదీ'లో పోలీసాఫీసర్ల పాత్రలు ఎక్కువగా ఉంటాయి. మరి... 'ఖైదీ' (కార్తీ) భార్య పాత్రలో అనుష్కా శెట్టి నటిస్తారా? లేక పోలీసాఫీసర్ రోల్ చేస్తారా? అనే విషయంపై స్పష్టత రావాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు. ఇక ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ ఏడాది సెప్టెంబరులో ప్రారంభించి, వచ్చే ఏడాది ప్రారంభంలో రిలీజ్ చేయాలనిప్లాన్ చేస్తున్నారని సమాచారం.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. రెబల్ స్టార్ ప్రభాస్ పోస్ట్



అహ్మదాబాద్ విమాన దుర్ఘటనపై రెబల్ స్టార్ ప్రభాస్ స్పందించారు. ఈ దుర్ఘటన నిజంగా దేశానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ప్రభాస్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ విషాదంపై ఇప్పటికే టాలీవుడ్ సినీతారలతో పాటు.. పలువురు బాలీవుడ్ ప్రముఖులు సైతం విచారం వ్యక్తం చేశారు. కాగా.. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రభాస్ సినిమాల విషయానికొస్తే ది రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారుయ ఈ మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.

## రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక?
# శూర్పణఖగా రకుల్?!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా! ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబు (SSMB29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.





ఈ ఏడాది ప్రారంభంలో 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. దక్షిణ చిత్ర పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ వల్ల ఇబ్బంది పడ్డానని చెప్పింది. హైదరాబాద్‌కు చెందిన కొందరు ఏజెంట్‌లు ఛాన్స్‌లు ఇప్పిస్తానంటూనే 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నారా..?' అని అడిగినట్లు తెలిపింది. ఆపై కొందరు టాలీవుడ్ నిర్మాతలు కూడా తనని పరోక్షంగా అలాంటి ప్రశ్నలే వేశారని చెప్పింది. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేగాయి. అయితే, తాజాగా మరోసారి ఫాతిమా రియాక్ట్ అయ్యారు. దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. 'కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది.

# తెలుగు నిర్మాతపై కాస్టింగ్ కౌచ్ కామెంట్స్.. క్లారిటీ ఇచ్చిన నటి

## ఫాతిమా గతంలో ఏం చెప్పిందంటే..

అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వాత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. 'హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హౌటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు. నీకు అవకాశం ఇవ్వాలంటే మేము చెప్పిందల్లా చేయాలని అన్నాడు. నేను కాదని చెప్పడంతో ఆ నిర్మాత నన్ను తదేకంగా చూస్తూ ఉండిపోయాడు. చాలా అసభ్యకరంగా క్యాస్టింగ్ కౌచ్ గురించి పచ్చిగానే అడిగేశాడు. ఇంకోకరు అదే విషయాన్ని డైరెక్ట్‌గా చెప్పకపోయినా.. వారు చెప్పినదాని అర్థం ఏమిటో స్పష్టంగా అర్థమైంది. ఒకప్పుడు బాలీవుడ్‌లో మంచి పాత్రలు రావడానికి సౌత్ సినిమా మొదటి అడుగు అని తాను నమ్ముతాను. కానీ, నాకు ఇలా జరుగుతుందని అనుకోలేదు.' అని ఆమె గతంలో వెల్లడించింది.



## దారుణ స్థితిలో బిగ్‌బాస్ విన్నర్ ఆరోగ్యం..

### అది జరగకూడదని కోరుకుంటున్నా

బాలీవుడ్ నటి, బిగ్‌బాస్ విన్నర్ సనా మక్బుల్ ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించిందని.. లివర్ సైరోసిస్ అనే వ్యాధితో సనా పోరాడుతోంది. ఇటీవల సనా హాస్పిటల్ బెడ్‌పై ఫోటోను పోస్ట్ చేయడంతో ఆమె అభిమానులను ఆందోళన చెందుతున్నారు. అయితే సనా ఐదేళ్లుగా ఆటో ఇమ్యూన్ హెపటైటిస్‌తో బాధపడుతోంది. గతంలోనే చికిత్స తీసుకున్నప్పటికీ ఏమాత్రం మెరుగవ్వలేదని తెలుస్తోంది. తన ఆరోగ్యంపై సనా మాట్లాడుతూ.. 'నేను కొంతకాలంగా ఆటో ఇమ్యూన్ హెపటైటిస్‌తో బాధపడుతున్నా. కానీ ఇటీవల పరిస్థితులు మరింత దిగజారాయి. నా రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా లేదు. నా కాలేయంపై దాడి చేయడం ప్రారంభించింది. ప్రస్తుతం నాకు లివర్ సిర్రోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కానీ నేను బలంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నా. ఇమ్యునోథెరపీని ప్రారంభించానని.. ప్రస్తుతం కోలుకోవడంపై దృష్టి సారించానని' ఆమె తెలిపింది. అయితే వైద్యులు కాలేయ మార్పిడి అవసరం రాకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని సనా తెలిపింది కొన్ని రోజులు కష్టమైన సరే కోలుకునేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించింది. ఇది అంత సులభం కాదని.. కానీ నేను అంత తేలికగా వదిలిపెట్టనని సనా మక్బుల్ అన్నారు. ప్రస్తుతం నెమ్మదిగా నడుస్తున్నానని తెలిపింది. ఈ పరిస్థితి తనను శారీరకంగా, మానసికంగా ప్రభావితం చేసిందని చెప్పింది. కాగా.. సనా మక్బుల్ బిగ్‌బాస్ ఓటీటీ సీజన్3 విన్నర్‌గా నిలిచింది. తెలుగులో దిక్కులు చూడకు రామయ్యా, మామ ఓ చందమామ చిత్రాల్లో నటించింది. బాలీవుడ్‌లో పలు సీరియల్స్‌తో పాటు సినిమాల్లోనూ నటించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com